# ఇంటింటికీ సంక్షేమ పథకాలు



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ

**రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించండి**

**హామీలు నెరవేర్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవండి**

**ఖమ్మాన్ని ఇప్పటికే తీర్చిదిద్దాం.. ఇకపై మరింత అభివృద్ధి చేస్తాం**

**అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

**మల్లెమడుగులో 192 డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ**

ఖమ్మం, అక్టోబర్ 7: హామీలు నెరవేర్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేవారు. ఖమ్మంలో శనివారం పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో రూ.11.61 కోట్లతో 8 బ్లాకుల్లో నిర్మించిన 192 డబుల్ బెడ్ రూం ఇళ్లను మంత్రి ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఇక్కడి ప్రజల అభ్యర్థన మేరకు దానవాయిగూడెం ప్రధాన రోడ్డు నుంచి మల్లెమడుగు వరకూ సీసీ రోడ్డు మంజూరు చేస్తామని, నేరుగా వచ్చేందుకు ఆర్వోబీను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో నిలిచిందని అన్నారు.

### ఖమ్మాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాం..

ఖమ్మాన్ని అద్భుతంగా తీర్చిదిద్దామని మంత్రి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో శనివారం పర్యటించిన ఆయన.. వివిధ డివిజన్లలో రూ.7.85 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ వీపీ గౌతమ్‌తోపాటు ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ సురభి, పునుకొల్లు నీరజ, బచ్చు విజయ్‌కుమార్, స్వామి, ఆర్‌జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, కూరాకుల నాగభూషణం, సునీల్‌రెడ్డి, బుడిగెం శ్రీను, తోట గోవిందమ్మ రామారావు, మాటేటి అరుణ, ధనాల రాధ, చావా మాధురి, నాగండ్ల కోటి, దండా జ్యోతి రెడ్డి, శ్రీనివాస్, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, కొమరయ్య, మేకల సుగుణారావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, కొప్పెర నర్సింహారావు, ఎర్రా అప్పారావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



స్టేడియంలో అథ్లెటిక్ సింథటిక్ కోర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సినీ నటి రీతు వర్మతో నిర్వాహకులు మర్రి జమున రెడ్డి, మర్రి మధుమతి రెడ్డి

## ఖమ్మంలో 'జేసీ మాల్' ప్రారంభం

### సందడి చేసిన సినీ తార రీతూవర్మ

రఘునాథపాలెం, అక్టోబర్ 7: ఖమ్మంలో 'జేసీ మాల్' నగర ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఇల్లెందు క్రాస్ రోడ్డులోని ఐటీ హబ్ ఎదురుగా శనివారం ఈ మాల్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు ప్రముఖ సినీ తార రీతూవర్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అధునాతమైన హంగులతో రూపుదిద్దుకున్న జేసీ మాల్‌లోని నూతన వస్త్రాలయం, సిల్వర్, గోల్డ్ జ్యూయలరీ విభాగాలను ఓపెన్ చేశారు. జేసీమాల్‌ను ప్రారంభించేందుకు వచ్చిన రీతూవర్మను చూసేందుకు అభిమానులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఇల్లెందు క్రాస్‌రోడ్డు నుంచి వైరా వెళ్లే ప్రధాన రహదారి జనసంద్రమైంది. ఈ సందర్భంగా హీరోయిన్ రీతూవర్మ మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన, నమ్మకమైన వస్త్రాలు, ఆభరణాలు లభించేలా జేసీ మాల్‌ను ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అభిమానుల కోరిక మేరకు.. 'దిగు దిగు దిగు నాగో..' పాటకు స్టెప్పులేశారు. బిగ్‌బాస్ షో ఫేం కాజల్, జేసీ మాల్ నిర్వాహకులు కృష్ణారావు, వెంకటరెడ్డి, మర్రి జమునారెడ్డి, మర్రి మధుమతిరెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- **బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక కృషి**
- **గ్రీన్‌ఫీల్డ్ మినీ స్టేడియం ప్రారంభంలో జడ్పీ చైర్మన్ కమల్‌రాజు**



మధిర టౌన్, అక్టోబర్ 7: క్రీడారంగ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తోందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. మధిర పట్టణంలో శనివారం పర్యటించిన ఆయన.. 2వ వార్డులో 2.65 కోట్లతో నిర్మించిన గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ప్రో కబడ్డీ విద్యార్థులతో ప్రో కబడ్డీ ఆడించారు. కలెక్టర్, సీపీ, చైర్మన్లు కలిసి కొద్దిసేపు షెటిల్ గేమ్ ఆడారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణు ఎస్ వారియర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు కలెక్టర్ మయాంక్ సింగ్, మధుసూదన్, సోమశేఖర్, బంధం శ్రీనివాసరావు, మొండితోక లత, మెండెం లలిత, శీలం విద్యాలత, వై.ప్రభాకర్, రమాదేవి, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

**బీసీ వృత్తిదారులకు చెక్కుల పంపిణీ**


మధిర టౌన్/ చింతకాని, అక్టోబర్ 7: అన్ని వర్గాల ప్రజలకు ఆత్మబంధువు ముఖ్యమంత్రి కేసీఆర్ అని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. మధిర, చింతకాని మండలాల్లో శనివారం పర్యటించిన ఆయన.. ఆయా మండలాల్లోని బీసీ, ఇతర వృత్తిదారులకు మంజూరైన రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బీసీ సంక్షేమ అధికారి గుడికందుల జ్యోతితోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ పల్లెల్లో ప్రగతి వెలుగులు

**సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు**

**ప్రజలను మోసగించేందుకే కాంగ్రెస్ గ్యారెంటీ హామీలు**

**అభివృద్ధి పనుల శంకుస్థాపనలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర**



జయలక్ష్మీపురంలో నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

వేంసూరు, అక్టోబర్ 7: తెలంగాణ పల్లెల్లో ప్రగతి వెలుగులు విరజిమ్ముతున్నాయని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని అన్నారు. వెనుకబడిన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి ప్రగతి కాంతులు నింపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని స్పష్టం చేశారు. 11 సార్లు ఈ రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్.. అన్ని రంగాలనూ సర్వనాశనం చేసిందని ఆరోపించారు. దళితులను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. మండలంలోని పల్లెవాడ, చోడవరంతండా, అడసర్లపాడు, శంభునిగూడెం, రామన్నపాలెం గ్రామాల్లో శనివారం పర్యటించిన ఆయన.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నారని స్పష్టం చేశారు. ప్రజలను మళ్లీ మోసగించేందుకే కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ హామీలు ఇస్తోందని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే రూ.12 లక్షలు ఇస్తామంటూ కాంగ్రెస్ ఇస్తున్న హామీలు మోసపూరితమైనవని అన్నారు. ప్రజలు వీటిని నమ్మవద్దని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల్లో సుమారు రూ.4 కోట్లతో చేపట్టిన నూతన పంచాయతీ భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పగుట్ల వెంకటేశ్వరరావు, గొర్ల సంజీవరెడ్డి, పాల వెంకటరెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, కొత్తూరు ఉమామహేశ్వరరావు, పుచ్చకాయల శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలోనే తండాల అభివృద్ధి

- **చిన్న పంచాయతీల్లోనూ అద్భుతంగా మౌలిక సదుపాయాలు**
- **కూసుమంచి, నేలకొండపల్లి పర్యటనలో ఎమ్మెల్యే కందాళ**
- **పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కూసుమంచి రూరల్, అక్టోబర్ 7: బీఆర్ఎస్ పాలనలోనే మారుమూల గిరిజన తండాలు గణనీయమైన అభివృద్ధిని సాధించాయని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న చిన్న పంచాయతీలకూ అద్భుతంగా మౌలిక సదుపాయాలు సమకూరాయని అన్నారు. కూసుమంచి మండలంలో శనివారం పర్యటించిన ఆయన.. లింగారాంతండాలో రూ.2.60 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. లింగారాంతండా – గన్యాతండా మధ్య రూ.90 లక్షలతో, లింగారాంతండా – గట్టుసింగారం మధ్య రూ.1.70 కోట్లతో రెండు బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేయించి నిర్మాణ పనులు మొదలుపెడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధికి బాటలు వేస్తున్న సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలో తనకు అధిక మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు బానోత్ శ్రీనివాస్, ఇంటూరి శేఖర్‌రావు, వేముల వీరయ్య, ఆసిఫ్‌పాషా, నాగేశ్వరరావు, చాట్ల పరుశురామ్, షేక్ అలీ, వాకా సుధారాణి, వడ్త్యా బాలకృష్ణ, రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నేలకొండపల్లిలో..**

నేలకొండపల్లి మండలంలో శనివారం పర్యటించిన ఎమ్మెల్యే కందాళ.. పలు గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. చెన్నారం – జక్కేపల్లి మధ్య రూ.2.70 కోట్లతో, భైరాగులగుట్ట – కొత్తకొత్తూరు మధ్య రూ.1.40 కోట్లతో చేపట్టిన రోడ్ల నిర్మాణాలకు శంకస్థాపన చేసారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కొంగర గ్రామంలో రూ.70 లక్షలు, మంగాపురంతండాలో రూ.35 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు, చెరువుమాధారంలో రూ.25 లక్షలతో నిర్మించే కాజ్‌వే నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. చెరువుమాధారం క్రాస్ రోడ్డులో తెలంగాణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్మించిన జెండా దిమ్మెను ప్రారంభించి జెండాను ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు మరికంటి ధనలక్ష్మి, వజ్జా రమ్య, శీలం వెంకటలక్ష్మి, ఉన్నం బ్రహ్మయ్య, గండు సతీశ్, రాయపూడి నవీన్, మస్తాన్, మాగి పుల్లయ్య, భూక్యా సుధాకర్, యెన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, పగిడిపత్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.